# 5

# బలమైన, ఆనందదాయకమైన క్రైస్తవ కుటుంబాలు

**మూల వాక్యం:** కీర్తనలు 127.

> యెహోవా యిల్లు కట్టించనియెడల,
> దాని కట్టువారి ప్రయాసము వ్యర్థమే;
> యెహోవా పట్టణమును కాపాడనియెడల,
> దాని కావలి కాయువారు మేలుకొని యుండుట వ్యర్థమే.
> మీరు వేకువనే లేచి చాల రాత్రియైన తరువాత పండుకొనుచు,
> కష్టార్జితమైన ఆహారము తినుచుండుటయు వ్యర్థమే;
> తన ప్రియులు నిద్రించుచుండగా ఆయన వారికిచ్చుచున్నాడు.
> కుమారులు యెహోవా అనుగ్రహించు స్వాస్థ్యము;
> గర్భఫలము ఆయన యిచ్చు బహుమానమే.
> యౌవనకాలమందు పుట్టిన కుమారులు,
> బలవంతుని చేతిలోని బాణములవంటివారు.
> వారితో తన అంబులపొది నింపుకొనువాడు ధన్యుడు,
> అట్టివారు సిగ్గుపడక గుమ్మములో తన విరోధులతో వాదించుదురు (కీర్తనలు 127).

యాత్రికులైన యూదులు యెరూషలేము సమీపిస్తుండగా, ప్రత్యేకించి దేవాలయం కనుదృష్టి మేరలో ఉండగా, ఉపయోగించే "అంగీకార గీతం" కీర్తన 127. ఈ సెట్టింగ్‌లో ఉపయోగించబడిన "ఇల్లు," "పట్టణము" అనే మాటలు ప్రత్యేకమైన భావంతో ఉపయోగించబడ్డాయి: "ఇల్లు" దేవాలయానికిని, "పట్టణం" యెరూషలేమునకును వాడబడ్డాయి. యెహోవా – రాయో రప్పో, గచ్చో కాదు – (ఆయన) దేవాలయానికి ప్రాముఖ్యతను ప్రసాదించినవాడు, యెరూషలేమును బలపరచినవాడు.

ఏదియెలాగున్నా, "ఇల్లు" అనేదానికి విపులమైన ప్రాముఖ్యత ఉంది. మూల వాక్యంలో ("the") అనేది "house"కు ముందు కన్పించదు. అక్షరార్థంగా ఈ వచనం ఏమంటుందంటే, "యెహోవా యిల్లు కట్టించనియెడల" – ఏ యిల్లయినా. మరోసారి కీర్తనవైపు చూడు. వాస్తవంగా, దీని ముఖ్యమైన విషయం యిల్లు: "కుమారులు యెహోవా అనుగ్రహించు స్వాస్థ్యము; గర్భఫలము ఆయన యిచ్చు బహుమానమే." ఈ విధంగా కీర్తన యొక్క ఆరంభ ప్రతిపాదనలో కుటుంబము చేర్చబడింది: యెహోవా గృహాన్ని కట్టించకపోయినట్టయితే, దాని కట్టువారి ప్రయాసము వ్యర్థమే; యెహోవా కుటుంబాన్ని కట్టనియెడల దాని కట్టువారి ప్రయాసము వ్యర్థమే. "యెహోవా," "కుటుంబము" అనే రెండు మాటలను మనస్సులో ఉంచుకో; ఈ పాఠంలో వాటి యొద్దకు వద్దాం.

వివాహము, గృహము అనే ఈ వరుసను మనం కొనసాగిస్తుండగా, కుటుంబంలోని బాంధవ్యాలను చూద్దాం. ప్రస్తుతానికి, మన దృష్టిని తలిదండ్రులుగా ఉండడం అనే అంశం మీద దృష్టి నిలుపుదాం.

ఈ పాఠాన్ని "బలమైన ఆనందదాయకమైన క్రైస్తవ (గృహం) కుటుంబాలు" అని పిలుద్దాం.[1] మనలో అధిక సంఖ్యాకులకు ఆలాటి కుటుంబాలు కావాలి. కాలేజీ ముగుస్తున్న పట్టభద్రులనుండి, Fortune 500[2] చీఫ్ ఎగ్జెక్యూటివ్ ఆఫీసర్స్, మరియు నీచమైన పత్రికల చందాదారులవరకు సర్వే చేయబడింది. ఈ గ్రూపులన్నిటిలోను ప్రజల యొక్క మొదటి కోర్కె – బలమైన కుటుంబ బాంధవ్యాలు.

Springfield, Missouriలోని సివిక్ క్లబ్బులో Royce Money[3] ఒకసారి మాట్లాడాడు. వచ్చినవారందరికి అతడు ఇండెక్స్ కార్డులు పంచాడు. అందులో అతి ముఖ్యంగా తోచిన ఐదు అంశాలను సూచించాలని హాజరైనవారిని కోరాడు. అందులో మనుషులు, బాధ్యతలు, ఉద్దేశాలు చేర్చబడ్డాయి. వారి ఎసైన్‌మెంటుతో పెనుగులాడిన మీదట, "మీకు కష్టం కలిగించే మాట చెప్తాను: మీ లిష్టులో మరో విషయాన్ని మీరు గుర్తుపెట్టాలని నేను కోరుతున్నాను" అని మని అడిగాడు. జనులు నిట్టూర్చారు, అతడు యింకో విషయం యింకో విషయం అంటూ చెప్పుతునే ఉన్నాడు. జనులు విసుగు తగ్గించి, గుర్తించడంలో మునిగిపోయారు. చివరిగా లిష్టులో ఒక విషయం మాత్రమే మిగిలిపోయింది. "ఇంకోదాన్ని గుర్తుపెట్టమని అడగడానికి నేను దిగజారబోవడం లేదు," "ఎంత మంది మీ కార్డుల మీద కుటుంబానికి సంబంధించినదాన్ని వదలివేసినవారున్నారు?" అని Royce Money అడిగాడు. దాదాపుగా ప్రతివారు చెయ్యి ఎత్తారు. "నీ దేవునికి నీకు ఉండే సంబంధాన్ని ఎంతమంది కలిగియున్నారు?" అని అడిగాడు. మరల, దాదాపు ప్రతి చెయ్యి లేచింది. కుటుంబానికిని, దేవునికిని తరువాతనే ఉద్యోగాలు, ప్రియమైన కార్యాలు, రాజకీయ స్వాతంత్ర్యం, మిగతా విషయాలు సూచింపబడ్డాయి. Royce Money మరో ప్రశ్న అడిగాడు: "ఈ చిట్ట చివరి ప్రాధాన్యతల మీద నిలిచి ఎంత సమయం మీరు గడుపుతారు?" శ్రోతల ముఖంలో, కళ్లలో కన్పించే భావం అతని ప్రశ్నకు జవాబు చెప్పింది.

ఈ పాఠంలో, మనం దేవుడు, కుటుంబం అనే అంశాన్ని గూర్చి మాట్లాడుతున్నాం. అనుకూలమైన ధోరణినే మనం తీసికొందాం. "బలమైన ఆనందదాయకమైన క్రైస్తవ గృహాలను కట్టడం." అనేక కుటుంబాల్లో జరిగే తప్పులను గూర్చి మనం తీవ్రంగా చూడ పని లేదు. విడిపోవడం మీద, అవిశ్వాస్యత మీద, పిల్లలను అలక్ష్యం చేయడం మీద, కుటుంబం మీద[4] మనో వ్యాకులత కలిగించే లెక్కలను చెప్పవచ్చు. ఆనంద దాయకమైన కుటుంబాలు కూడ ఉన్నాయి – బలమైన కుటుంబాలు ఉన్నాయి. "వాటిని అలా చేసింది ఏమిటి?" వాస్తవమైన జవాబు ఏమంటే – అవి దేవుడు కోరిన కుటుంబాలుగా ఉన్నాయి.

అది కొంచెం తేటపడనట్టుండవచ్చు. అంశాన్ని చేపట్టడానికి మనకు "బలమైన ఆధారాలు" అవసరం. Nick Stinnett పరిశోధననుండి మనం ఆరు వాస్తవాలను చేపట్టవచ్చు.

కొన్ని సంవత్సరాల క్రిందట, Dr. Stinnett ఓక్లహోమా స్టేట్ యూనివర్సిటీ Family Studiesలో ప్రొఫెసర్‌గా ఉండి, బలమైన కుటుంబాలేర్పడడానికి దోహదం చేసే కారణాలేమిటి అన్న విషయం మీద శ్రద్ధపెట్టాడు. ఆ సమయంలో, కుటుంబంలో ఉండగల దోషాలేమిటి అనేదానిమీదనే పరిశోధన జరిగింది. బలమైన కుటుంబాల మీద అతడు తన పరిశోధనను ఆరంభించాడు. బలమైన కుటుంబాలుగా యోగ్యత పొందడానికి వారు అధికమైన వైవాహిక సంతోషాన్ని నిరూపించాలి. అధిక స్థాయిలో తలిదండ్రులు, పిల్లలు సంతృప్తిని కనబరచాలి. పరస్పరం ఒకరికొకరు ఆలంబనంగా ఉండాలి.

అనేక కుటుంబాలు ఇంటర్వ్యూ చేయబడ్డాయి. సమాచారాన్ని క్రమబద్ధం చేసినప్పుడు, ఆ కుటుంబంలో ఆరు అంశాలు అధిక శాతం ప్రముఖంగా వెలుపలికి వచ్చాయి:

(1) ఒకరినొకరు ఘనముగా ఎంచి వారు బయటికి చెప్పుకుంటారు.

(2) మంచి ఉత్తర ప్రత్యుత్తరాలకు వారు మాదిరులుగా ఉంటారు.

(3) ఆ కుటుంబం కలిసి కాలం గడుపుతూ ఉంటుంది.

(4) కుటుంబంలోని సభ్యులు కుటుంబానికి ఒప్పగించుకుంటారు.

(5) వారు హెచ్చు స్థాయిలో మతపరమైన ఏకీ భావాన్ని కలిగి ఉంటారు.

(6) దుఃఖ సమయాన్ని ఆ కుటుంబం అనుకూలమైన విధానంలో డీల్ చేసే సామర్థ్యం కలిగియుంటుంది.

ఇది కథ యొక్క అంతం కాదు. ఇంటర్వ్యూస్ చేయడంలో తనతో పనిచేసినవారితో Dr. Stinnett ఈ విషయాలను చర్చించాడు. ఈ లక్షణాలన్నీ బైబిల్లో ఉన్నట్టు (బైబిల్లో ఈ ప్రతి లక్షణమున్నట్టు) వారు గుర్తించారు. అది మనలను ఆశ్చర్యపరచకూడదు. కీర్తనల రచయిత ఏమన్నాడు? "యెహోవా ఇల్లు కట్టించనియెడల దాని కట్టువారి ప్రయాస వ్యర్థమే."

జీవితంలోని ప్రతి పరిథికి బైబిల్లో జవాబులు ఉన్నాయని నేటి కుటుంబాలు గ్రహించవలసిన గొప్ప అవసరతలలో ఒకటైయుంది – వ్యక్తిగతమైన బాంధవ్యాలతో సహా. నీకు గొప్ప వివాహం కావాలనుకుంటే, నీవు బైబిలు వద్దకు వెళ్లవలసియుంది. నీకు గొప్ప స్నేహం కావాలనుకుంటే, నీవు బైబిలు చెంతకు వెళ్లవలసియుంది. "ఒకరితోనొకరు ఎలా మంచిగా బాంధవ్యాలు కలిగియుండాలో కనుగొనడానికి ముందు వెనుకలు ఆలోచింపకుండా క్రొత్త నిబంధన తెరిస్తే ఏ పేజీలోనైనా కొంత కన్పిస్తుంటుంది" అని చెప్పబడింది.[5] నేను దాన్ని నమ్ముతున్నా. దేవుని ప్రేమించకుండా ఒకరితో ఒకరం సఖ్యత లేకుండా ఉండలేమని యోహాను నొక్కి చెప్పాడు (1 యోహాను 4:20, 21). ఇతరులు నీకు ఏమి చేయాలని కోరుకుంటావో నీవును వారికి అదే చేయుమని ప్రభువైన యేసు చెప్పారు (మత్తయి 7:12).[6] మనం కనికరం చూపకుంటే కనికరంలేని తీర్పు పొందుతామని యాకోబు అన్నాడు (యాకోబు 2:13; KJV)!

బలమైన, ఆనందదాయకమైన క్రైస్తవ కుటుంబాలను నిర్మించడంలో ఈ బైబిలు సూత్రాలను వివిధములైన పంథాలను ఉపయోగించవచ్చు – మరియు ప్రతి పంథాయు విలువగలదిగానే ఉంటుంది. మన పంథా ఏమంటే, ముందుగానే ప్రస్తావించబడిన

ఆరు లక్షణాలను వినియోగించి, వాటిలో ప్రతి ఒక్కటి బైబిల్లో ఏ విధంగా వాడబడిందో పరిశీలించడం. వాటిలో ప్రతి ఒక్కదాన్ని కేవలం మనం తాకగలం. అయితే మనం కోరుకున్న గృహాలను మనం కలిగియుండాలంటే – బైబిలునందు కనబడే ఆదేశాలను అనుసరించడంవలన యెహోవా యిల్లు కట్టించిన భావాన్ని కలిగించుదాం.[7]

## ఇరుపక్షములు యథార్థమైన గణ్యతనిచ్చుకొనుట

బలమైన కుటుంబాల మొదటి లక్షణం ఈ మాటల్లో వ్యక్తపరచబడింది: "బలమైన కుటుంబాలు ఒకరికొకరు యథార్థమైన గణ్యతను నిలకడగా వ్యక్తపరచుకొంటారు. మానసికంగా వారు ఒకరినొకరు కట్టుకొంటూ, తమ్మును గూర్చి తాము మంచిగా ఫీలయ్యేలా యితరులు చేస్తారు."[8]

ఆలాటి ఉత్తర ప్రత్యుత్తరాలు కుటుంబంలో ముఖ్యం. సాధారణమైన జీవితంలోనే ఉత్తర ప్రత్యుత్తరాలు ముఖ్యం. మనం అభినందింపబడగోరతాం. కొన్ని వ్యతిరేకతలు జీవితంలో ఎల్లప్పుడు భాగమైయుంటాయి. కాని చిన్న వ్యతిరేకత బహు దూరం తీసికొనిపోతుంది. కుటుంబంలోని సన్నిహిత బాంధవ్యాలలో అనుకూలమైన ఉత్తర ప్రత్యుత్తరాలు ప్రత్యేక ప్రాముఖ్యతను పొందుతాయి. మన కుటుంబ పరిధికి వెలుపల మనం అభినందించబడతాం లేక విమర్శింపబడతాం; అయితే మనకు ఎవరు అతి ప్రాముఖ్యమైనవారో వారినుండి ఆలాటి ట్రీట్‌మెంట్ పొందినప్పుడు అది మనలను ధ్వంసం (నాశనం) చేయవచ్చు.

అభినందనను వ్యక్తపరచుకొంటూ ఒకరినొకరు కట్టుకునే విషయాన్ని గూర్చి బైబిలు ఏమైనా చెప్పుతుందా? అది అలా చెప్పుతుందని నీకు తెలుసు. గత పాఠంలో మనం ఎఫెసీయులకు 4:29ని ఉపయోగించాం: "వినువారికి మేలు కలుగునట్లు అవసరమును బట్టి క్షేమాభివృద్ధికరమైన అనుకూలవచనమే పలుకుడి గాని దుర్భాష యేదైనను మీ నోట రానియ్యకుడి." జ్ఞాపకం వస్తున్న మరొక లేఖన భాగం 1 థెస్సలొనీకయులకు 5:11: "కాబట్టి మీరిప్పుడు చేయుచున్నట్టుగానే యొకనినొకడు ఆదరించి యొకనికొకడు క్షేమాభివృద్ధి కలుగజేయుడి." అభినందన తెలపడంలో తప్పిపోయిన దృష్టిలో అంశాన్ని చూస్తూ, లూకా 17లోని ప్రభువువారి విచారకరమైన మాటల యొద్దకు మనం వెళ్లవచ్చు: "పదిమంది శుద్ధులైరి కారా; ఆ తొమ్మండుగురు ఎక్కడ?" మన కుటుంబాల విషయంలో మనలో అనేకులు కృతజ్ఞత కలిగియుండాలి కాని, బహు ఎక్కువసార్లు మనం మన దీవెనలను గూర్చి పట్టించుకోము.

"గృహములో మన మాటలు ఎన్నడూ కాదన్నట్టు ఉండకూడదంటావా?" అని ఎవరైనా అడుగవచ్చు. లేదు, అట్టిది నిజమైన స్థితి కాదు, న్యాయమైనది కాదు, లేఖనానుసారమైనది కూడ కాదు – అయితే మనం విషయాలను సమతుల్యంగా ఉంచవచ్చు. గృహంలో మాట్లాడుకునే విషయాలు 80 శాతం అనుకూలమైనట్టుగా ఉండాలని కమ్యూనికేషన్ నిపుణులంటారు.[9] ఈ విషయంలో మనం పౌలు వద్దనుండి పాఠం నేర్చుకోవచ్చు. వ్యతిరేకతలతో డీల్ చేసేటప్పుడు, "ఈ పంథాను" ఉపయోగించాడు:

పౌలు పత్రికకు అనుకూలంగా, ఆరంభిస్తాడు, ప్రతికూలమైన విషయాలను చర్చిస్తాడు చివరిగా అనుకూలమైన మాటలతో ముగిస్తాడు. ప్రేమ అభినందనలకు నడుమ వ్యతిరేకమైనవి "ఒత్తిపట్టబడతాయి."

## మంచి ఉత్తర ప్రత్యుత్తరాలు

"మంచి ఉత్తర ప్రత్యుత్తరాల ఆదర్శాలు" అనేది తరువాత లక్షణముగా పరిశోధకులు పేర్కొన్నారు.

40 సంవత్సరాలకు పైగా కౌన్సిలింగ్‌లో, బాధింపబడే కుటుంబాలలో, వివాహాలలో ఉత్తర ప్రత్యుత్తరాల లోపము తప్పక ప్రధానమైన వాస్తవమైయుంటుంది. "మంచి ఉత్తర ప్రత్యుత్తరాల ఆదర్శాలు" బలమైన వివాహాలకు, కుటుంబాలకు మంచి లక్షణమై ఉంటుందంటే నేను ఆశ్చర్యపడను.[10]

ఉత్తర ప్రత్యుత్తరాలు – కొన్ని అవసరతలు ఎక్కువ ప్రాధాన్యమైయుంటాయి, కాని ఆ కొన్ని అవసరతలే తీర్చబడడం బహు కష్టంగా ఉంటాయి. మాటాడబడిన, వ్రాయబడిన మాటలను అందించ ప్రయత్నించడంలో జీవితమంతా గడిపినవాడనుగా, నేను కొన్నిసార్లు దాదాపుగా నిరాశచెందుతాను. ఒక మనిషినుండి మరియొక మనిషి యొద్దకు ఒక ఆలోచన, ఒక తలంపు, ఒక ఉద్వేగాన్ని అందించడం ఎంత కష్టమౌతుందో!

ఉత్తర ప్రత్యుత్తరాల అంశం విశాలమయ్యింది. అయితే బలమైన కుటుంబ బాంధవ్యాల్లో ఉత్తర ప్రత్యుత్తరాల గుణగణాలకు సంబంధించి యిక్కడ ఒక జాబితా యివ్వబడింది:

(1) బలమైన కుటుంబ బాంధవ్యాలు గల సభ్యులు అర్థం చేసికొంటారు; వారిని అర్థం చేసికోనిస్తారు. వారు మాట్లాడడానికి ఆలకించడానికి సమయం తీసికొంటారు.

(2) బలమైన కుటుంబ బాంధవ్యాలుగలవారు – తాము ఎలా ఫీలౌతున్నది వ్యక్తపరచడానికి స్వాతంత్ర్యం తీసికొంటారు – మరియు అలా వ్యక్తపరచడం ప్రోత్సహింప బడుతుంది.

(3) బలమైన కుటుంబాలలో, ప్రతిదాని విషయంలో అదే విధంగా ఫీలవ్వరు. వేర్వేరు సభ్యులు ఒకరిపట్ల ఒకరు గౌరవం కలిగియుంటారు.

(4) బలమైన కుటుంబాలలో, ఏమి చెప్పబడింది అనేదానికంటే ఎలా చెప్పబడ్డాయనే విషయాలు ప్రాముఖ్యంగా ఆలోచిస్తారు.

(5) బలమైన కుటుంబాలలో, ఉత్తర ప్రత్యుత్తరాలు వ్యతిరేకమైనవాటియందు కాక అనుకూలమైనవాటియందు కేంద్రీకరించుతారు.

(6) బలమైన కుటుంబాల్లోని సభ్యులు ఒకరికొకరు చెవియొగ్గుతారు – చెవియొగ్గి నేర్చుకుంటారు. అటు మాటలతోను, యిటు మాటలు లేని మార్గాల్లోను తగినట్టుగా ప్రత్యుత్తరమిస్తారు.[11]

(7) బలమైన కుటుంబాల్లో, ఉత్తర ప్రత్యుత్తరాలు సమయస్ఫూర్తితో కూడినవై – నవ్వును పుట్టించే మాటలతో మధ్య మధ్య ఆటంకపరచబడుతూ ఉంటుంది.

ఈ పరిస్థితులను గుర్తు చేసే లేఖన భాగాలు మనస్సుకు వస్తున్నాయా? మాట్లాడుట, చెవి యొగ్గుటకు సంబంధించి అనేకమైన బైబిలు వాక్యాలున్నాయి. యాకోబు 1:19వ యిలా అంటుంది, "ప్రతి మనుష్యుడు వినుటకు వేగిరపడువాడును, మాటలాడుటకు నిదానించువాడును, కోపించుటకు నిదానించువాడునైయుండవలెను." ఇతరులతో ఉండవలసిన బాంధవ్యాలను సూచించే సాధారణమైన స్వభావ లక్షణాలను ఈ క్రింది లేఖన భాగాలు ఉదహరిస్తాయి:

> సమస్తమైన ద్వేషమును, కోపము, క్రోధము, అల్లరి, దూషణ, సకలమైన దుష్టత్వము మీరు విసర్జించుడి. ఒకని యెడల ఒకడు దయగలిగి కరుణాహృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకరినొకరు క్షమించుడి (ఎఫెసీయులకు 4:31, 32).
>
> కాగా, దేవునిచేత ఏర్పరచబడినవారును పరిశుద్ధులును ప్రియులునైనవారికి తగినట్లు, మీరు జాలిగల మనస్సును, దయాళుత్వమును, వినయమును, సాత్వికమును, దీర్ఘశాంతమును ధరించుకొనుడి. ఎవడైనను తనకు హానిచేసెనని యొకడనుకొనిన యెడల ఒకని నొకడు సహించుచు ఒకనినొకడు క్షమించుడి, ప్రభువు మిమ్మును క్షమించినలాగున మీరును క్షమించుడి (కొలొస్సయులకు 3:12-14).

ప్రత్యేకించి బహుగా కన్పించే ఒక వచనం మరొక పాఠంలో నేను క్లుప్తంగా ప్రస్తావించాను. "ప్రేమగలిగి సత్యము చెప్పుచు క్రీస్తువలె ఉండుటకు, మనమన్ని విషయములలో ఎదుగుదము ఆయన శిరస్సైయున్నాడు" (ఎఫెసీయులకు 4:15). ఆ లేఖన భాగంలో నొక్కి పలికింది దేవుని వాక్యం యొక్క సత్యం మీద (యోహాను 17:17). అయితే సందర్భం "సత్యం" అనే పదం యొక్క ప్రయోగాన్ని ఇంకా అధికంగా విస్తరింపజేస్తుంది - అంటే సాధారణంగా సత్యం. 25వ వచనం యిలా అంటుంది: "... గనుక మీరు అబద్ధమాడుట మాని ప్రతివాడును తన పొరుగువానితో సత్యమే మాటలాడవలెను." ఇది మనం కుటుంబ బాంధవ్యాలకు వర్తింపజేద్దాం. మన ఉత్తర ప్రత్యుత్తరాలలో *స్వాతంత్ర్యముండాలి;* సత్యం పలకడానికి మనమందరం స్వతంత్రులమై యుండాలి. అదే సమయంలో, మనం ఒక్క *పరిమితిని* అంగీకరించాలి: మనం మాట్లాడేది *ప్రేమతో* ఎల్లప్పుడు ప్రదర్శింపబడాలి. ఆ రెండును - అంటే సత్యము ప్రేమ - అనే రెండును ఎల్లప్పుడు కలిసి ఉండాలి. ఈ విషయాన్ని గుర్తు చేసికొనడానికి యిక్కడ ఒక ప్రతిపాదన ఉంది: "ప్రేమలేని సత్యము మహా గొప్పదైతే స్పర్శలేనితనమై ఉంటుంది, అతి చెడ్డ స్థితిలో నియంతృత్వమౌతుంది, కాని ప్రేమలేని సత్యము వేషధారణ అవుతుంది."

## కలిసి కాలం గడపడం

పేర్కొనబడిన తరువాత లక్షణం "కలిసి కాలం గడపడం." వాస్తవంగా ఈ లక్షణాల్లో ఎక్కువ ఒకదానిమీద ఒకటి పడతాయి: నీవు కలిసి కాలం గడపకపోతే, అభినందనను నీవు వ్యక్తపరచలేవు సరిగదా ఉత్తర ప్రత్యుత్తరాలను నేర్చుకొననూ లేవు.

కలసి కాలం గడపడం - కాలపు నాణ్యత మరియు కాల పరిమాణము[12] - అనేక

కుటుంబాలు ఎదుర్కొనే అతి పెద్ద సవాలైయుండవచ్చు. Dr. Stinnett చేసిన పరిశోధనవంటిది Dolores Curran జరిగించి *ఆరోగ్యమైన కుటుంబ లక్షణాలు* అనే ఒక పుస్తకం రాసింది. ఆ పుస్తకంలో ఆరోగ్యమైన కుటుంబానికి సమయం లేకపోవడమనేది బహుగా విస్తరించిన శత్రువై ఉంటుందని ఆమె చెప్పింది. మరో రచయిత James Dobson ఏమన్నాడంటే, తమ కాల నిర్ణయ పట్టికలో మితిమించి ఒప్పగించుకున్న ఏ కుటుంబాన్ని తాను ఎరుగ లేదు[13] అని అన్నాడు.

మన సమాజంలో ఒకానొకప్పుడు, అనేక కార్యకలాపాలు కుటుంబం చుట్టే తిరిగేవి. అయితే అనేక కుటుంబాలలో అది ఏ మాత్రం నిజం కాదు. ఇప్పుడు పెద్దవారు నిర్వహించే పెక్కు వ్యవహారాలలోనూ పిల్లలు చిక్కుకునే అనేక కార్యకలాపాల్లోనూ జీవితం భగ్నమౌతుంది. కుటుంబాలు కలిసి కాలం గడపడం కష్టమైపోయింది. బలమైన ఆరోగ్యకరమైన, ఆనందదాయకమైన క్రైస్తవ కుటుంబాలు *కలిసి* ఉండడానికి సమయం కుదుర్చుకుంటాయి.

ద్వితీయోపదేశకాండం 6:5–7, 9 వంటి లేఖన భాగాలచే కలిసి సమయం గడిపే అవసరతను నొక్కి చెప్పబడింది:

> నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణశక్తితోను నీ దేవుడైన యెహోవాను ప్రేమింపవలెను. నేడు నేను నీకాజ్ఞాపించు ఈ మాటలు నీ హృదయములో ఉండవలెను. నీవు నీ కుమారులకు వాటిని అభ్యసింపజేసి, నీ యింట కూర్చుండునప్పుడును త్రోవను నడుచునప్పుడును పండుకొనునప్పుడును లేచునప్పుడును వాటిని గూర్చి మాటలాడవలెను, సూచనగా వాటిని నీ చేతికి కట్టుకొనవలెను ... నీ యింటి ద్వార బంధములమీదను నీ గవునుల మీదను వాటిని వ్రాయవలెను.

ఇక్కడ యివ్వబడిన ఆదేశం ప్రకారం నీవు నీ యింట నీ పిల్లలతో నీవు ప్రయాణం చేసేటప్పుడు, పడక సమయంలో, ఉదయ కాలాన ఉండాలి.

నడిచే ప్రతి క్షణం కుటుంబంలోని యితరులతో గడపాలని ఈ లేఖనం యొక్క భావం కాదు.[14] తలిదండ్రులు తమ పిల్లలతో ఉండడానికి సమయం తీసికోవాలని, నవ యువకులు తమ తలిదండ్రులతో ఉండడానికి సమయం తీసికోవాలని ఈ లేఖనం యొక్క భావమైయుంది. (కొన్ని కుటుంబాలు "కుటుంబపు రాత్రులను" నిర్ణయించు కుంటాయి.) ఇలా చేయడానికి మన జీవితంలో యితర విషయాలను తగ్గించుకొని ఏది ప్రాముఖ్యమయ్యిందో దానికి నిన్ను నీవు సమర్పించుకోవలసి వస్తుంది (మత్తయి 6:24–34 చూడు). ఉదాహరణకు, ఇతర కుటుంబాలకంటే ఆరోగ్యకరమైన కుటుంబాలు తక్కువగా T.V. చూస్తారని Dolores Curran అంది.

## కుటుంబ బాధ్యత

తరువాత లక్షణము "కుటుంబానికి ఒప్పగించుకొనడం" అనే మాటల్లో వ్యక్తపరచ బడింది.

కుటుంబ బాధ్యత రెండు విధములుగా వ్యక్తపరచవచ్చు: (1) కుటుంబమంతటికి

బాధ్యత కలిగియుండుట; అంటే, కుటుంబం పనిచేసేలాగునను, అది నిలిచియుండు నట్టును చేయడం. (2) కుటుంబంలోని వ్యక్తులకు ఒప్పగించుకోవాలి. సహోదరులు సహోదరీలు తరచుగా రెండవ సూత్రాన్ని ఉదహరిస్తారు. నా జీవితమంతటిలో నాకొక ఫిలాసఫీ ఉంది "నేను కాయ్‌ని గూర్చి మాట్లాడగలను, కాని నీవు మాట్లాడకుండ ఉండవలసింది, *ఎందుకంటే అతడు నా సహోదరుడు."*

ఇటీవలి సంవత్సరాలలో ప్రతివానికి "కుటుంబమనే" భావన ఉండాలి; ప్రతివానికి వ్రేళ్లు కావాలి, ప్రతివానికి కుటుంబ పారంపర్యాలు కావాలని పరిశోధకులు కనుగొన్నారు. ఈ బాంధవ్యాలు మన జీవితాలకు స్థిరత్వం తెస్తాయి.

"కుటుంబం" మన భావానికి సంబంధించి అనేక లేఖన భాగాలు మాట్లాడతాయి. ఉదాహరణకు, 1 తిమోతి 5:4 యిలా అంటుంది, "అయితే ఏ విధవరాలికైనను పిల్లలు గాని మనుమలు గాని యుండినయెడల, వీరు మొదట తన యింటివారియెడల భక్తి కనుపరచుటకును, తమ తలిదండ్రులకు ప్రత్యుపకారము చేయుటకును నేర్చుకొనవలెను; ఇది దేవుని దృష్టికనుకూలమైయున్నది." "పిల్లలును మనుమలును తమ భక్తిని ఆచరణలో పెటుట్టకును తమ తలిదండ్రులకును ముత్తవ్వలకును ప్రత్యుపకారము చేయుటకును నేర్చుకొనవలెను, ఎందుకనిన అది దేవుని ఆనందింపజేయునదైయుంది" అని NIV అంది.

దీనికి సంబంధించిన మరొక లేఖన భాగము 1 తిమోతి 5:8: "ఎవడైనను స్వకీయులను విశేషముగా తన యింటివారిని, సంరక్షింపక పోయినయెడల వాడు విశ్వాస త్యాగము చేసినవాడై అవిశ్వాసికన్న చెడ్డవాడై యుండును." అవిశ్వాసులకు సహితం కుటుంబమనే భావన ఉందని పౌలు అంటున్నాడు. క్రైస్తవులకు అలాటి భావన లేకపోవడం ఎంత విషాదకరం!

కుటుంబానికి సంబంధించిన బాధ్యత ఎక్కడ ఆరంభమౌతుంది? అది తల్లి తండ్రితో ఆరంభమౌతుంది (1) వారు ఒకరికొకరు పూటపడినవారై తమ వివాహాన్ని పనిచేయ నిచ్చినవారు, (2) వివాహము జీవితాంతమువరకు అని మత్తయి 19:3–9 వంటి లేఖన భాగాలను నమ్మినవారు, (3) *agape* అనే ప్రేమచే వారు నింపబడినవారు – బాధ్యతతో కూడిన ప్రేమ, స్వార్థ రహితమైన ప్రేమ, షరత్తులులేని ప్రేమ – ఒకరినొకరు ఆనందింపజేయడానికి ఒప్పగించుకున్నవారు.

ఈలాటి దానిలో నీవు బంధింపబడకపోయినట్టయితే, తలిదండ్రులే[15] ఈలాటి గుణలక్షణాలకు కీలకమైనవారు – *ఈ విషయంలో తల్లికంటె తండ్రియే ఎక్కువ బాధ్యతగా ఉండాలి.*

## భక్తి సంబంధమైన విలువలు

ఆరోగ్యకరమైన, ఆనందదాయకమైన కుటుంబాలకుండే మరో లక్షణం ఏమంటే, "హెచ్చు స్థాయిలో భక్తివైపు మొగ్గు చూపడం."

సంఘ కూడికలకు హాజరు, భక్తి కార్య కలాపాలలో పాలుపొందడం వంటి భక్తి

సంబంధమైన విలువలను Dr. Stinnett గుర్తించాడు, కాని దానికంటే యింకా ఎంతో ఎక్కువ అందులో ఉంది అంటాడు. బలమైన కుటుంబాలు "ఆత్మసంబంధమైన జీవిత విధానానికి" సమర్పింపబడినట్టు అతడు అన్నాడు. అంటే, వారి విశ్వాసము వారి జీవితంలోని ప్రతి భాగాన్ని తాకుతుందని అతడంటాడు. "మనమెవరిమో దాన్నిబట్టి మనం చేసేవాటిని చేస్తాం, మరియు మనం ఏమి నమ్ముతున్నామో దాన్నిబట్టి మనం యిది అయ్యున్నామని" తలిదండ్రులు వారి పిల్లలకు తెలుపుతారు.

ఆరోగ్యకరమైన కుటుంబానికి మతపరమైన స్థిర నమ్మికలు అనేక విధములుగా తోడ్పడతాయని పరిశోధకులు కనుగొన్నారు. వారి స్థిర నమ్మికలు జీవితాలకు గమ్యాన్ని, బలాన్ని చేకూర్చుతాయి. మత సంబంధమైన వారి సమర్పణనుండి కుటుంబ సభ్యులు తమ బలాన్ని ఆధారాన్ని పొందుతారు. ఆనందదాయకమైన కుటుంబానికి అవసరమైనవన్నీ – అనుకూల స్వభావ లక్షణాల ప్రాముఖ్యత, కోపాన్ని ఎలా తన హద్దుల్లో ఉంచుకోవాలో, క్షమాపణ, ఓర్పు అనే విషయాలను గూర్చి వారి మత సంబంధమైన స్టడీస్‌లో నేర్చుకుంటారు. వారి సాధారణమైన విలువలు బలీయమైన ఆనందదాయకమైన కుటుంబాలను నిలపడానికి అవసరమైన ("రూల్స్‌ను" సెట్ చేస్తాయి) "నియమాలను" ఏర్పరచుతాయి.

Stinnett చే పేర్కొనబడిన ఆరు లక్షణాలలో దీన్ని మాత్రమే నేను కొద్దిగా మార్పు చేస్తున్నా. మన అంశం "బలమైన ఆనందదాయకమైన *క్రైస్తవ* కుటుంబాలను కట్టడం," మరియు "మత *సంబంధమైన* విలువలు" అనేదాన్ని "*క్రైస్తవ* విలువలుగా" నేను మార్చుతున్నా.

"విలువలు" అనేది అయిదవదిగా పేర్కొన్నది కేవలం Stinnett చే ఆ క్రమం యివ్వబడినందుకే. ఇది జాబితాలో పైగా ఉండాలని నేను అంటే, నీవు నాతో ఏకీభవిస్తావని నేను రూఢిగా నమ్ముతా. మన మూల వాక్యాన్ని గుర్తుంచుకో: "యెహోవా ఇల్లు కట్టించని యెడల, దాని కట్టువారి ప్రయాస వ్యర్థమే." విలువలకు సంబంధించి అనేక సూత్రాలు ప్రస్తావించవచ్చు (ప్రస్తావించనగును). అయితే మనం నాల్గింటి మీద దృష్టి నిలుపుదాం.

(1) బలమైన ఆనందదాయకమైన *క్రైస్తవ* కుటుంబాలు కలిగియుండడానికి గాను, తల్లిదండ్రులిద్దరును నమ్మకమైన క్రైస్తవులైయుండాలి – క్రీస్తు కార్యమునకు ఒప్పగించు కున్నవారైయుండాలి. కుటుంబంలోని ప్రతి సభ్యుడును విశ్వాసము బాప్తిస్మముల ద్వారా క్రీస్తును "ధరించుకున్నవారై" యుండాలి (గలతీయులకు 3:26, 27).

(2) బలమైన ఆనంద దాయకమైన *క్రైస్తవ* కుటుంబము కలిగియుండడానికి, ప్రభువు యొక్క శిక్షలోను, బోధలోను తమ పిల్లలను తర్ఫీదు చేయవలసిన బాధ్యత తలిదండ్రులమీద ఉన్నట్టు వారు గ్రహించాలి. పిల్లలకు బైబిలు క్లాసులు లభ్యమయ్యే పక్షంలో, అవి అనుబంధంగా ఉంటాయి, కాని ప్రాథమిక బాధ్యత తలిదండ్రులమీద అందులో ప్రత్యేకించి తండ్రులమీద ఉంది (ప్రత్యేకించి తండ్రులు; ఎఫెసీయులకు 6:4 చూడు).

(3) బలమైన ఆనందదాయకమైన *క్రైస్తవ* కుటుంబాలకు, బాధ్యతాయుతమైన వయస్సు వచ్చిన ప్రతి కుటుంబ సభ్యుడు[16] ప్రభువు సంఘంలో నమ్మకమైన సభ్యుడైయుండాలి. వారు కేవలం "గుడికి వెళ్లి వచ్చేవారిగా" ఉండరాదు. వారు సంఘమందు చురుకైన సభ్యులైయుండాలి. "విస్తరించబడినవారి కుటుంబానికి" సంఘము

తప్పునిసరియైన భాగమైయుండాలి.[17]

(4) బలమైన ఆనందదాయకమైన క్రైస్తవ కుటుంబానికి, (తల్లి తండ్రితో ఆరంభించి) – కుటుంబంతో ప్రారంభించి జీవితంలోని ప్రతి పరిధిలో క్రైస్తవ సూత్రాలను ఆచరించడానికి ప్రయాసపడవలసియుంటుంది.

## క్లిష్ట పరిస్థితిని పరిష్కరించుట

చివరి గుణలక్షణం "క్లిష్ట పరిస్థితిని అనుకూలమైన విధానంలో డీల్ చేయగల సామర్థ్యం."

"క్లిష్ట పరిస్థితి" అనేది గడ్డు సమస్య. ఆలాటి సమస్య మామూలు విధానంలో పరిష్కరింపబడదు. అందువలననే అది క్లిష్ట పరిస్థితి అయ్యింది.[18] బలహీనమైన కుటుంబాలకు వలెనే బలమైన కుటుంబాలకు కూడ క్లిష్ట పరిస్థితులు ఏర్పడతాయి. వ్యత్యాసమేమంటే వాటిని వారు చేపట్టే విధానమే. బలమైన కుటుంబాలు వాటిని అనుకూలమైన విధానంలో చేపట్టుతారు.

క్లిష్ట పరిస్థితులు అనుకూలంగా చేపట్టడానికి ప్రాథమికంగా ఆరోగ్యకరమైన కుటుంబాలు ముందుగా పేర్కొనబడిన గుణలక్షణాలు కలిగే ఉన్నాయి. కలిసి సమయాన్ని గడుపుతారు కనుకను, ఒకరినొకరు అభినందించుకుంటారు కనుకను, సమస్యలు ఉత్పన్నమైనప్పుడు, బలమైన వారి బాంధవ్యాలు కృశించిపోవు. వారు ఉత్తర ప్రత్యుత్తరాలు మంచిగా కలిగియున్నందున, వారి సమస్యల్లోగుండా వారు మాట్లాడుకుంటారు. వారు కుటుంబానికి కట్టుబడియున్నందున, కుటుంబాన్ని వారు చీలిపోనియ్యరు. తమ విశ్వాసాన్ని బట్టి, సమస్యల్లోనుండి వీలయ్యే లాభాలను క్లిష్ట పరిస్థితుల గుండా వారు చూడగలరు.

క్లిష్ట పరిస్థితులను చేపట్టడం అంత తేలిక కాదు. అన్ని కుటుంబాలు చేసినట్టే, ఆరోగ్యకరమైన కుటుంబాలు కూడ వారి సమస్యలతో సతమతమౌతారు. అయినా, వారి గృహంలో ఉన్న అనుకూల పరిస్థితిని బట్టి, బలహీనమైన వ్యక్తులవలె కాక, బలమైన కుటుంబాలుగా క్లిష్ట పరిస్థితినుండి విజయవంతంగా బయటికి వస్తాయి.

క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనుటలో క్రైస్తవ కుటుంబాలవలె మరి ఏ కుటుంబాలు అనుకూలమైన విధానంలో ఎదుర్కోవు. బలముకొరకు క్రైస్తవ కుటుంబంలో ఒకరికొకరు తోడుగానుండుట మాత్రమే గాక, వాటికి ఈ క్రింద చెప్పబడిన వాగ్దానాలున్నాయి కూడ!

> దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పముచొప్పున పిలువబడినవారికి మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము (రోమా 8:28).

> నా సహోదరులారా, మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించునని యెరిగి, మీరు నానా విధములైన శోధనలలో పడునప్పుడు, అది మహానందమని యెంచుకొనుడి. మీరు సంపూర్ణులును, అనూనాంగులును, ఏ విషయములోనైనను కొదువలేనివారునై యుండునట్లు ఓర్పు తన క్రియను కొనసాగింపనీయుడి (యాకోబు 1:2-4).

## ముగింపు

మనం ఆలోచించిన ఆరు లక్షణములవైపు మరోసారి చూద్దాం. బలీయమైన క్రైస్తవ కుటుంబములో:

(1) మన అభినందన వ్యక్తపరచబడింది.

(2) ఉత్తర ప్రత్యుత్తరాల విధానం మంచిగా ఉంది.

(3) కుటుంబం కలిసి కాలం గడుపుతోంది.

(4) కుటుంబంలోని సభ్యులు కుటుంబంకొరకు పాటుపడతారు.

(5) వారికి అత్యధికమైన స్థాయిలో మతపరమైన (క్రైస్తవ) భక్తి ఉంటుంది.

(6) అనుకూలమైన విధానంలో క్లిష్ట పరిస్థితులను సరిచేసికొనే సామర్థ్యముంది.

మనం వాస్తవికంగా ఉండాలి, ఏ కాలంలోనైనా ఈ ఆరు లక్షణాలు నూటికి నూరు పాళ్లుగల కుటుంబాలు బహు తక్కువే. ప్రతి కుటుంబానికి మంచి రోజులున్నాయి, చెడ్డ రోజులున్నాయి. అయితే ఆరు లక్షణాలను మన కుటుంబాలలోనికి తెచ్చి పెంచుకోవచ్చు. ఇవి అవాస్తవమైనవో లేక చేరలేని ఆదర్శాలో కాదు; ఈ గుణలక్షణాలన్నీ బైబిల్లో ఉపదేశింపబడినవే,

బలమైన ఆనందదాయకమైన క్రైస్తవ గృహాలు కావాలంటే, (1) దేవుని సహాయముతో మన కుటుంబాలు ఏమైయుండాలో అలా ఉండుటకు మనం *తీర్మానించుకోవాలి,* (2) బలమైన కుటుంబాలు ఏమి చేస్తాయో వాటిని *చేయనారంభించాలి.* (3) *ప్రభువుమీద ఆనుకొనడానికి నేర్చుకోవాలి.* "దేనినిగూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనములచేత కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియ జేయుడి" (ఫిలిప్పీయులకు 4:6).[19]

---

సూచనలు

[1]Royce Money's book *Building Stronger Families* (Wheaton, Ill.: Victor Books, 1984). అనుమతితో ఉపయోగించబడింది. [2]*Fortune* magazine వ్యాసానికి సంబంధించిన ఆర్థిక విషయాలు. "Fortune 500" అమెరికాలో హెచ్చుగా డబ్బు సంపాదించే 500 కంపెనీల జాబితాను పేర్కొంటుంది. [3]Dr. Royce Money యిప్పుడు Abilene Christian University President గతంలో ఆయన ACUలో కౌన్సిలింగ్ మరియు కుటుంబాన్ని గురించి స్పెషలైజ్ చేసిన ప్రొఫెసరుగా ఉండేవాడు. ఆయన క్రింద నేను పలు క్లాసులు నేర్చుకున్నాను. [4]ఈ వరుస పాఠాలలో ఉన్నట్టుగానే, పాశ్చాత్య నాగరికతకు సంబంధించిన సమస్యలకు ప్రత్యేకంగా డైరెక్ట్ చేయబడింది. నీ సంస్కృతి వేరైతే దానికి అనుగుణంగా చెప్పుకోవాలి. మీ సంప్రదాయంలో ప్రస్తుతం ఈ సమస్యలు లేకపోయినా, అది ఆ దిశ గుండానే పోతుందని నేను హామి యిస్తున్నాను. నీ శ్రోతల మీద ఈ సూత్రాల ప్రభావం కలిగియుండేలా ఉపదేశించడానికి యిదే సమయం. [5]Money, 15. [6]బాంధవ్యాలకు సంబంధించిన క్రొత్త నిబంధన ఉపదేశంలో మత్తయి 6:12ని నీవు చేర్చుకోవచ్చు. [7]ఈ వరుసలో వివాహము, కుటుంబము అనేవాటిమీద పరిశోధన చేసినవారిని నేను కోట్ చేస్తూ ఉంటా. "అధికారం" అనే ఉద్దేశంతో కోట్ చేయను అని గ్రహించు. బైబిలు ఒక్కటి మాత్రమే ఎదురులేని అధికారమైయుంటుంది. దేవుని మాట మాత్రమే తప్పులేనిది. బైబిలు సూత్రాలను ఉదహరించడానికి వీటిని కోట్ చేస్తాను. క్రైస్తవేతర రచయితలను పౌలు కోట్ చేసినది దీనికి ముందు మాదిరి (అపొస్తలుల కార్యములు 17:28; తీతు 1:12). [8]Money, 16. [9]Ibid., 18. [10]ఉత్తర ప్రత్యుత్తరం ఎంతో ముఖ్యమైనది. దానిమీదనే నేనొక పాఠం తయారు చేశాను. కుటుంబం మీద నేను ప్రసంగించిన ఒక వరుసలో, బలమైన కుటుంబానికి ఉండే ఆరు లక్షణాలలో ఉత్తర ప్రత్యుత్తరాలనే పాఠం ఒకటి.

[11]మనం ఎలా చూస్తాము, మనం ఎలా నిలబడతాము లేక కూర్చుంటాము, మన దేహము యొక్క పొజిషన్‌తో "మాటలు లేకుండ" విషయాన్ని చెప్తుతాం. అనుకూలంగా స్పందించడానికి మాట్లాడేవాని కన్నులలోనికి చూస్తాం, ముందుకు ఒరుగుతాము, అంగీకారంతో మన తలలు ఊగిస్తాము. [12]"Quality time vs. quantity time" అనే భావనను ఎవరో ఆలోచించినట్టుంది. తలిదండ్రులు తమ పిల్లలతో కొంత కాలం గడప ప్రోత్సహించడానికి. "Quantity time" కంటె "quality time" గడపడం ఎక్కువ ప్రాముఖ్యమని ఆ తలిదండ్రులు చెప్పబడ్డారు. ఈ వ్యత్యాసంలో కొంత నిజం ఉంది. కొందరు తలిదండ్రులు తమ పిల్లలతో అనుదినం గంటలుతరబడి గడుపుతారు ("quantity time"). కాని అవసరమైన శ్రద్ధను వహించరు ("quality time"). ఈ విభిన్నతలోని బలహీన అంశం ఏమిటంటే, నీవు నీ బిడ్డతో గడపాలనే అరగంట కాలంలో తాను వేరొకటి చేయకోరవచ్చు ("quality time"). మన పిల్లలమీద అనుకూలమైన ప్రభావం కలిగియుండడానికి వారితో "quantity time"గా గడపాలి. అది "quality time" అవుతుంది. ఆ ఉపదేశించగల క్షణాలు "quality time" అనే కొద్ది నిమిషాలకు పరిమితి చేయలేం. పిల్లలకు మనం కావలసినప్పుడు మనం వారి వద్ద ఉండాలి. [13]ఈ రెండు మూలాలు Money చేతనే సూచించబడ్డాయి, 43. [14]"Disengaged families" అనే ప్రయోగాన్ని కౌన్సిలర్స్ ఉపయోగిస్తారు. కుటుంబంలోని సభ్యులు ఒక్కొక్కరు తమ సొంత మార్గాల్లో వెళ్లి తమ సొంత విధానాల్లో జీవిస్తారు. మరియు "enmeshed families"లో సభ్యులందరు కలిసి పని చేస్తారు అందులో వ్యక్తిత్వమే ఉండదు. ఈ రెండింటి మధ్య బ్యాలెన్సును మనం సాధించాలి. [15]నేను సాధారణంగా "Dad" and "Mom" అనే పదాలను వాడతాను. ఆలాటి ఆప్యాయతతో కూడిన పదాలు బైబిల్లో ఉన్నాయి. (ఉదాహరణకు, "Abba" అనేది "తండ్రిని" ఆప్యాయతగా పిలిచే పదమైయుంది [మార్కు 14:36; రోమా 8:15; గలతీయులకు 4:6]). నీకు నీ శ్రోతలకు బహుగా నచ్చే పదాలను వాడు. [16]"బాధ్యతాయుతమైన వయస్సు" మీద వ్యాఖ్యానాలను చూడు. [17]ఎఫెసీయులకు 5:25 సంఘం పట్ల క్రీస్తు ప్రేమను తెలుపుతుంది. మన క్రైస్తవ సోదరీ సోదరుల పట్ల ఆలాటి ప్రేమను కనుపరచాలి. [18]ఈ క్లిష్టతను కొన్నిసార్లు కౌన్సిలర్స్ రెండు విధాలుగా విభజించారు. (1) Developmental crises అవి మానవ జీవిత పరిధుల్లో జరిగే మార్పుల్లో ఏర్పడేవి. జననాలు, వివాహాలు, మరణాలు అనేవాటిలో ఏర్పడేవి. (2) ఆకస్మిక సంభవాలకు సంబంధించిన క్లిష్ట పరిస్థితులు తీవ్రమైన అస్వస్థత, ఉద్యోగ లేమి, అసహజమైన మరణాలు ఏర్పడినప్పుడు ... . [19]ఈ పాఠాన్ని ప్రసంగంగా ఉపయోగించగోరితే, నీ శ్రోతలు తమ కుటుంబాలను బలీయంగా, ఆనందదాయకంగా, క్రైస్తవ గృహాలుగా కట్టునట్లు నొక్కి చెప్పు. దానికి ముందు వారు నమ్మకమైన క్రైస్తవులుగా ఉండాలి. "మనలో ప్రతి ఒక్కరు తమ్మును తాము పరీక్షించుకొనడంలో ఆరంభం కావాలి: కుటుంబంలో నేను ఎలా ఉండాలో అలా ఉంటున్నానా?" క్రైస్తవులు కానివారు ఎలా క్రైస్తవులు కావాలో చెప్పు (గలతీయులకు 3:26, 27), అపనమ్మకంగా ఉంటున్న క్రైస్తవులు పునరుద్ధరింపబడాలని చూద్దాం (అపొస్తలుల కార్యములు 8:22; యాకోబు 5:16).

## సువార్తికులకు, ఉపదేశకులకు నోట్సు

ఈ మెటీరియల్‌ను నేను ప్రసంగంగాను బైబిలు క్లాసులోను ఉపయోగించాను. రెండుకంటె ఎక్కువ పాఠాలయ్యే మెటీరియల్ ఉంది. ప్రత్యేకించి ఈ ఆలోచనలు వివరించి, పెంచి, ఉదహరించినట్టయితే.

నేను ఉపదేశించడానికి కంప్యూటర్ ప్రింటర్ ఉపయోగించి, ప్రధానమైన ఐడియాలతో ఇవి ప్లానల్ బోర్డు మీద పెట్టబడ్డాయి. అదే ప్రయోగాలు చాక్ బోర్డుమీద, చార్టుతో, ఓవర్ హెడ్ ప్రొజెక్టరులో లేక కీ బోర్డు (ప్లాష్) కార్డులే చేయవచ్చు. నీకు అలా కాకుంటే, అయిదవ పాయింటు మనం చర్చించేటప్పుడు, ముందు "మతపరమైన విలువలు" అనే పదాన్ని బోర్డుపై చూపించి తరువాత "క్రైస్తవుని విలువలు" అని మార్చు.

"యెహోవా ఇల్లు కట్టించని యెడల" అనేది మరొక పాఠమై ఉండకూడదు.